www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 17 | జూన్ | 2026 | పేజీలు: 08



పది, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ

పదో తరగతిలో రాష్ట్రంలో తొలి స్థానం, ఇంటర్‌లో రెండో స్థానం సాధించిన ములుగు

"అమ్మకు అక్షరమాల"తో మహిళా అక్షరాస్యతకు కొత్త ఊపు

# అక్షరంతోనే అభివృద్ధి

## అక్షరాస్యతలో ములుగు జిల్లా రాష్ట్రానికే ఆదర్శం





**ములుగు, అక్షిత న్యూస్ :** అటవీ, వెనుకబడిన ప్రాంత జిల్లాగా గుర్తింపు పొందిన ములుగు విద్యారంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. విద్యా ఫలితాల్లో ములుగు సత్తా చాటారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో, రోటరీ ..మిగతా 2లో



# ఆరోగ్య భద్రతకు చోటు

### కలెక్టర్ అనురాగ్ జయంతి

### హుస్సేనాబాద్ కేజీబీవీని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** భువనగిరి పట్టణ పరిధిలోని హుస్సేనాబాద్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించి జరిగిన అడ్మిషన్ల వివరాలను కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎన్ని కొత్త అడ్మిషన్లు వచ్చాయని , విద్యార్థినుల హాజరు శాతం ఎలా ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ..మిగతా 2లో

# నిజాయితీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్

### సంగారెడ్డిలో కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం

### ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ నేతల విమర్శలు

### ప్రజాస్వామ్య పరిరక్షణకు బీఎల్ఏలు కీలకమని మహేష్ కుమార్ గౌడ్




**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** సంగారెడ్డిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ..మిగతా 2లో



# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గల మందుల గది, ఇంజక్షన్ గది, ఓపి విభాగం, ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్, విభాగాలు, పలు వార్డులు పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన ..మిగతా 2లో

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**

మందులు, ఓపీ, తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. మోతాక్ పల్లి గ్రామం సుద్ద వాగులో ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణా జరగకూడదన్నారు. నిత్యం ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఈవో భోజన్న, తహసిల్దార్లు శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఆసుపత్రి వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతకు చోటు





**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలించారు. రిపేర్ పనులు నెమ్మదిగా సాగుతున్న విషయంపై ఆరా తీసిన కలెక్టర్, ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.పాఠశాల స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పు కూరగాయలు నాణ్యతను పరిశీలించారు.విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వంట నూనె ప్యాకెట్లపై ఉన్న గడువు తేదీలను పరిశీలించి, కాలపరిమితి ముగిసిన వస్తువులు వినియోగించరాదని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం పేరుకుపోకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్షరంతోనే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**

క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 99.30 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మొదటి స్థానం, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రెండో స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. అధికారులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రోత్సాహానికి సైకిళ్లు జిల్లాలోని అన్ని మండలాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రోటరీ క్లబ్ సహకారంతో 50 సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని మంత్రి అన్నారు. మారుమూల, అటవీ ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

**సేవా కార్యక్రమాలు అభినందనీయం**

కరోనా కాలం నుంచి మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిళ్లు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులను మంత్రి ప్రత్యేకంగా







అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

**'అమ్మకు అక్షరమాల'తో మహిళా విద్యా చైతన్యం**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం మహిళా అక్షరాస్యతకు కొత్త దిశానిర్దేశం చేస్తోందని మంత్రి తెలిపారు. చదువురాని 12 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులను గుర్తించగా, తొలి విడతలో 6 లక్షల మందికి నిర్వహించిన అక్షరాస్యత పరీక్షల్లో 83.33 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. రెండో విడతలో మరో 6 లక్షల మందిని పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

**విద్యార్థులు లోతుగా నేర్చుకోవాలి**

విద్యార్థులు కేవలం బట్టీ పట్టే విధానాన్ని కాకుండా ప్రతి అంశాన్ని లోతుగా అర్థం చేసుకుంటూ చదువుకోవాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపు నిచ్చారు.

**100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం**

జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, డీఐఈఓ వీరేంద్ర కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్



**మొదటి పేజీ తరువాయి...**

పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఈ నెల 23న ఆందోల్‌లో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై మరో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. 2002లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా సాగిందని, ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియలో మాత్రం కొంతమంది ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. చీఫ్ ఎలక్షన్ కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని, మతతత్వ పార్టీలకు లబ్ధి చేకూరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి, తన ఓటు కూడా గల్లంతైనా ఆశ్చర్యపోనని వ్యాఖ్యానించిన ఆయన, ఓటర్ల హక్కులను కాపాడేందుకు బీఎల్‌ఏలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన అవసరాన్ని అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీకి వివరించి ఒప్పించిన నాయకుడు దామోదర రాజనర్సింహ అని కొనియాడారు. రాజకీయాల్లో తనకు తొలి పాఠాలు నేర్పిన నాయకుడు కూడా దామోదరేనని పేర్కొన్నారు. ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ దేశంలో నిజాయితీ రాజకీయాలకు ప్రతీక అని, ఆమె నామినేషన్‌ను అకారణంగా తిరస్కరించారని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీపై విమర్శలు గుప్పించిన మహేష్ కుమార్ గౌడ్, అధికారాన్ని శాశ్వతంగా భావించే వారి అహంకారం ఎక్కువకాలం నిలవదని వ్యాఖ్యానించారు. దేవుళ్లపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, అయితే దేవుడి పేరుతో ఓట్లు అడిగే రాజకీయాలను కాంగ్రెస్ ఎప్పుడూ చేయదని స్పష్టం చేశారు. జై శ్రీరామ్ నినాదం అందరికి ఆమోదయోగ్యమేనని, జగ్గారెడ్డి తరచూ పూజలు నిర్వహిస్తారని పేర్కొంటూ, మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం సరైన విధానం కాదని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పటికే ఉన్న ఉద్యోగాలను కూడా తగ్గిస్తోందని విమర్శించారు. దేశాన్ని ప్రజలే కాపాడుకోవాలని, మతం పేరుతో ప్రజలు ఓట్లు వేయరని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా తమకు గౌరవమేనని పేర్కొన్న ఆయన, బీఆర్ఎస్ పాలనలో పదేళ్లలో 50 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 80 వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులు మాత్రమే అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పీహెచ్‌సీ నుంచి నిమ్స్ వరకు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సవాల్**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన మహేష్ కుమార్ గౌడ్, గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసిన అభివృద్ధి పనులపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని, తెలంగాణకు రావాల్సిన నిధులు ఇంకా విడుదల కాలేదని విమర్శించారు. సబర్మతి నది అభివృద్ధికి నిధులు కేటాయించే కేంద్రం, మూసీ నది ప్రక్షాళనకు మాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్

# సేవలు అభినందనీయం

### కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్




**కరీంనగర్, అక్షిత బ్యూరో:** నగరంలో తరచూ ఏదో ఒక సందర్భంలో సామాజిక కార్యక్రమాలను చేపడుతూ సమాజ సేవ చేస్తున్న మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం నగరంలోని శాస్త్రి రోడ్ లో మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ జన్మదినం సందర్భంగా నగరంలోని 66 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన, సుమారు 400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళను పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. నగరంలోని 66వ డివిజన్ కు చెందిన సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ తన జన్మదినం సందర్భంగా ఔదార్యాన్ని చాటడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన దృష్ట్యా పేద విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ లను పంపిణీ చేసి ఉదారతను చాటడం హర్షించదగ్గ విషయం అన్నారు. కోవిడ్ 19 లో 615కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ సరుకులను అందించారని గుర్తు చేశారు. కోవిడిలో మృతి చెందిన వారి అంతక్రియలను సైతం నిర్వహించారన్నారు. కుల మతాలకతీతంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, ఫుడ్ ఫర్ హంగర్ కార్యక్రమం ద్వారా ప్రతి శనివారం 250 మందికి సరిపడా అంగడిలో ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గోల్డెన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంఏ మతినున్న హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 3,500 లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్ సిస్టంను విరాళంగా ఇచ్చారని చెప్పారు. రెగ్యులర్గా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. మృత్యువుతో పోరాడే రోగులకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ను సైతం అందుబాటులోకి తెచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే విధంగా మానవసేవయే మాధవసేవ పరమావధిగా శ్రీరామనవమి సందర్భంగా అన్నదానం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రంజాన్ మాసంలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి క్రీడలను సైతం నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. పైన పేర్కొన్న కార్యక్రమాలను గడచిన మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కిసాన్ నగర్ లో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చి ఉదారతను చాటారు. మానవాళికి నిదర్శంగా నిలిచిన బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో తరిస్తున్న ఎంఏ మతిన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్ది వేణు, నగునూరి వేణు, మంద విజయ్, డాక్టర్ అస్మత్, మాడిశెట్టి రాము, తాళ్లపల్లి చిన్న, కీర్తి శ్రీను, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, మొహసీన్, అహ్మద్, గోటికార్ ప్రకాశ్, పోలోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజనీతి శాస్త్రంలో జన్ను విజయ్ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం

### మహదేవ్పూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధుల నిర్వహణ

### తెలంగాణ గిరిజన అభివృద్ధి పరిపాలన అనే సిద్ధాంత వ్యాసానికి దక్కిన గౌరవం



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాజనీతి శాస్త్రంలో జన్ను విజయ్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం. వరంగల్ జిల్లా దేశాయిపేట గ్రామానికి చెందిన జన్ను విజయ్ కుమార్ కు కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం నుంచి డాక్టరేట్ ప్రధానం చేసింది. లిట్రైబల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ తెలంగాణలి ఏ స్టడీ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ గిరిజన అభివృద్ధి పాలన తెలంగాణలో ఒక అధ్యయనం కరీంనగర్ జిల్లా అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ ప్రకటించింది కాకతీయ విశ్వవిద్యాలయం.

విశ్రాంత ప్రొఫెసర్ జి వీరన్న పర్యవేక్షణలో జన్ను విజయ్ కుమార్ ఈ సిద్ధాంత గ్రంథం పూర్తి చేశారు. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. రాజనీతి శాస్త్రం విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ పొందిన విజయ్ కుమార్ ను విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్, రిజిస్టర్ ప్రొఫెసర్ వీ రామచంద్రం, రాజనీతి శాస్త్ర విభాగం బి , ఓ,ఎస్ డాక్టర్ జి.కృష్ణయ్య,స్థానికులు సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్, జన్ను కోర్నెలు,మేకల కుమారస్వామి,కళాశాల అధ్యాపక బృందం, పరిశోధకులు, స్నేహితులు బంధువులు అభినందించారు.

## అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్ అక్షిత న్యూస్:** మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక,అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతి పత్రాలు పరిశీలించడమే కాకుండా బాధితుల సమస్యలను ఓపికగా విన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు,ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు, తాగునీరు, రహదారులు, విద్యుత్, భూసంబంధ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ ఫిర్యాదులను సమర్పించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కొన్ని అత్యవసర సమస్యల విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కాగా మరికొందరు ఆరోగ్య సమస్యలను డాక్టర్ కవ్వంపల్లి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రిపోర్టులను పరిశీలించి వారి తగు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

## ఖమ్మం బాలిక హత్య ఘటన అమానుషం

### నిందితున్ని కఠినంగా శిక్షించాలి

### వరంగల్‌లో రజక సంఘాల నిరసన ర్యాలీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** మైనర్ బాలికపై ఖమ్మం జిల్లాలో జరిగిన హత్యాచారం, ఘటనను నిరసిస్తూ రజక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నుంచి చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు ఎండి గౌస్ పాషాపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో వేగంగా విచారణ జరిపి మరణదండన విధించాలని కోరారు. రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేసి రజకులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నూతనకంటి ఆనందం, చిట్యాల భిక్షపతి, మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, బోగీ సురేష్,రజక సంఘం బాధ్యులు చల్లగురుగుల దళపతి, బస్వరాజు రాజ్‌కుమార్, కొత్తకొండ శ్రీనివాస్, శనిగరం శ్రీధర్, శేఖర్, ఓం ప్రకాష్,రమేష్, బాబు, శీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాఠశాల విద్యార్థుల రవాణా వాహనాల భద్రతపై పోలీస్, రోడ్డు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణాలో నిమగ్నమైన వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు మరియు మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో భాగంగా, ఫిట్‌నెస్ లేని 17 స్కూల్ బస్సులు, 50 ఆటోలను సీజ్ చేయడం జరిగింది. అలాగే సరైన పత్రాలు రిజిస్ట్రేషన్, పర్మిట్, ఇన్సూరెన్స్ లేని 64 వాహనాలపై, యూనిఫాం ధరించని 13 మంది డ్రైవర్లపై, నంబర్ ప్లేట్ లేని మరియు ఓవర్‌లోడింగ్‌తో నడుపుతున్న 9 వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. మొత్తంగా 87 వాహనాలపై ఉల్లంఘనలు నమోదు చేశారు. "ప్రతి చిన్నారి భద్రత మనందరి బాధ్యత. పాఠశాల వాహనాల డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే సహించేది లేదని, వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ మరియు ఇతర పత్రాలు ఉండాలి. వేగ నియంత్రణ పాటిస్తూ, మొబైల్ ఫోన్ వినియోగం లేదా మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము," అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.కవిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీటీసీ నిట్ట నారాయణ



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి వెంకయ్య అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న ఆకుతోటపల్లి మాజీ ఎంపిటిసి నిట్ట నారాయణ వెంకయ్య కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం 5000/ – వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది వెంకయ్య కుటుంబానికి చెదోడు వాదోడుగా ఉంటానని మనోధైర్యం చెప్పాడు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి  కంబాలపల్లి భాస్కర్ గంధం బాలరాజ్  శేఖర్ వెంకట్ మల్లేష్ మృతుని కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

### సామాజిక సేవ లక్ష్యంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ సంఘ సేవకులు పట్టణ 5 వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణపూర్ తండాకు చెందిన శోభా సురేష్ నాయక్ కూతురు మానస వివాహానికి ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సామాజిక సేవే తమ లక్ష్యమని, ముఖ్యంగా పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేయడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా బూరుగు వెంకటేశం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బూరుగు వెంకటేశం ను తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఈ మేరకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమ్మోహన్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు వెంకటేశం రామన్నపేట పట్టణ, మండల పద్మశాలి సంఘం ఏర్పాటు విషయంలో కీలకంగా వ్యవహరించడంతోపాటు సంఘ బలోపేతానికి సాయశక్తుగా చేస్తున్నారు. చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న ఆయనను క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా నియామకం కావడంతో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్, రామన్నపేట కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జేల్ల వెంకటేష్, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్, నాయకులు రవ్వ నరసింహ, రవ్వ సత్యనారాయణ, మహేశ్వరం అశోక్, కైరంకొండ నందు, చలమల గోపాల్,  హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

### 61వ డివిజన్లో  కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్,అక్షిత ప్రతినిధి :** కాజీపేట్ 61వ డివిజన్‌లోని వెంకటాద్రి నగర్, ప్రశాంత్ నగర్ లలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి  శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం నాటికి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో 90 శాతం పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాజీపేట రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను వేగవంతం చేశామని, త్వరలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

గడిచిన రెండున్నర సంవత్సరాలుగా నగరంలో ఎటువంటి భూ కబ్జాలు జరగకుండా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అన్ని ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇటీవల హంటర్ రోడ్ లో కొందరు వ్యక్తులు చేసిన ఉదాంతం ప్రజలు గమనించారని తెలిపారు. వైఎస్సార్ నగర్ సంబంధిత అంశంపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ నిర్వహిస్తోందని చెప్పారు. ప్రైవేట్ భూములకు సంబంధించి కోర్టు తీర్పే అంతిమమని, ప్రభుత్వం న్యాయపరమైన నిర్ణయాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. భూమి ప్రభుత్వ స్థలమని తేలితే ఒక్క గజం కూడా ఆక్రమణకు గురికాకుండా కాపాడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో  స్థానిక నాయకులు, అధికారులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:** జూన్ 20 శనివారం జరిగే రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 20తేది శనివారం   రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు,  కుటుంబపరమైన కేసులు,  వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,  విద్యుత్ చౌర్యం,  చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని  పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతికుమార్, దామెర ఎస్.ఐ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## మద్దినేని ప్రసాదరావు- కమల దాతృత్వం అభినందనీయం

### పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో బీఫార్మసీ తృతీయ సంవత్సరం చదువుతున్న వేగినాటి  దీపికకు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు శ్రీమద్దినేని ప్రసాదరావు – కమల  ఆర్థిక సహకారంతో కాలేజీకి చెల్లించవలసిన మూడో సంవత్సరం ఫీజును 35 వేల రూపాయల చెక్కు ను ఈ రోజున దీపికకు అందజేయడమైనది. వేగినాటి దీపిక బీఫార్మసీ చదువుకొనుటకు ఆర్థిక స్తోమత లేక చదువును ఆపేసిన విషయాన్ని తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు బీఫార్మసీ పూర్తి చేయుటకు కాలేజీకి కట్టవలసిన నాలుగు సంవత్సరాల కాలేజీ ఫీజును చెల్లించేందుకు ముందుకు రావడం జరిగింది. అందులో భాగంగానే మూడో సంవత్సరం కాలేజీ కు కట్టవలసిన ఫీజు 35 వేల రూపాయల చెక్కును ఈరోజు వేగినాటి దీపిక కు అందజేయడమైనది. అనంతరం పిఆర్పిఏ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రసాదరావు కమల దంపతులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతాభివందనాలు తెలియజేయడమైనది.

ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ  బాధ్యులు పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు  కొంగర పురుషోత్తమరావు చావ రమేష్ బాబు సిరిపురపు రమణారావు ఆళ్ల వెంకటరావు తాళ్లూరి గోపాలరావు  కొండలరావు బి. కోటేశ్వరరావు కొత్త శ్రీనివాసరావు సీతారామయ్య తాత రాఘవయ్య  ప్రసాద్ ఎం ఏ. హమీద్ పారుపల్లి వెంకటేశ్వరరావు  సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే

# పోలీసులకు సమాచారం ఇవ్వండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** కప్రజల భద్రతే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. తమ పరిసరాల్లో ఎవరైనా గుర్తు తెలియని లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనుమానితుల తనిఖీలను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా తనిఖీల్లో పాల్గొని పోలీసుల పనితీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన కొందరు నేరస్తులు వరంగల్ నగరానికి చేరుకుని ఇళ్ల చోరీలు, చైన్ స్నాచింగ్‌లు మరియు ఇతర ఆస్తి నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను కలిపే ప్రధాన రైల్వే జంక్షన్లుగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు ఉండటంతో నేరస్థులు రైలు మార్గాల





ద్వారా ఇక్కడికి చేరుకుని నేరాలకు పాల్పడి, అనంతరం తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నారని తెలిపారు.

ఈ తరహా నేరాలను అరికట్టేందుకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో రెండు బృందాలు వరంగల్ రైల్వే స్టేషన్‌లో, మరో రెండు బృందాలు కాజీపేట రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ రైల్వే పోలీసులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి వచ్చే రైళ్లలో ప్రయాణించే అనుమానిత వ్యక్తులను ఈ ప్రత్యేక బృందాలు గుర్తించి వారి సామగ్రితో పాటు పూర్తిస్థాయిలో తనిఖీ చేస్తున్నాయని తెలిపారు.

వారి వ్యక్తిగత వివరాలను సేకరించి, వేలిముద్రలు, ఫోటోలు తీసి, ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతతో పాటు పోలీసు శాఖ వద్ద ఉన్న ఆధునిక డేటాబేస్‌లతో సరిపోల్చి పరిశీలిస్తున్నామని వివరించారు.

తనిఖీల సమయంలో ఎవరైనా వ్యక్తి గతంలో నేరాలకు పాల్పడినట్లు రికార్డుల్లో ఉన్నట్లయితే, పోలీసుల వద్ద ఉన్న సాంకేతిక పరికరాల ద్వారా క్షణాల్లో ఆ వివరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అటువంటి సందర్భాల్లో వెంటనే అప్రమత్తమై సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని చెప్పారు.

అదేవిధంగా తనిఖీల సందర్భంగా సేకరించిన అనుమానితుల వివరాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నామని, నాలుగు మంది సభ్యులతో కూడిన ప్రతి ప్రత్యేక బృందం షిఫ్ట్‌ల వారీగా నిరంతరం విధులు నిర్వహిస్తూ అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచుతోందని కమిషనర్ తెలిపారు.

ఈ తనిఖీల్లో క్రైమ్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, జీఆర్‌పీ డీఎస్పీ కృపాకర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్ఐ అభినవ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను రద్దు చేసి రైతులకు సరిపడా ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**




**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** యూరియా యాప్ ను రద్దు చేసి రైతులకు సరిపడా యూరియాను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం కల్వకుర్తి డివిజన్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని యూరియా ద్వారా రైతులకు అనేక అవసరాలు ఏర్పడ్డాయని అన్నారు రైతులకు సరైన యూరియా అందకపోవడంతో దిగుబడి కూడా తగ్గుతుందని అన్నారు ఇప్పటికీ యూరియా అవసరాల కోసం రైతులు లైన్లో నిలబడుతున్నారని అన్నారు విత్తనాల ధరలు ఎరువుల ధరలు పెంచారని దీంతో రైతులకు సాగుకు విపరీతమైన భారం పడుతుందని అన్నారు నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేయాలని నకిలీ విత్తనాల అమ్ముతున్న షాపులపై పీడీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు,సి ఆంజనేయులు పరశురాములు సిద్దయ్య బక్కయ్య, జగన్ రామా అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**







**కాజీపేట, అక్షిత ప్రతినిధి :** సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం "ప్రపంచ రక్తదాతల దినోత్సవం" వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమాజంలో రక్తం కొరతను తీర్చడానికి నిరంతరం శ్రమిస్తూ, 'ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్' తరఫున అనేక రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని ఈ వేదికపై ప్రత్యేకంగా సత్కరించారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రెడ్ క్రాస్ ప్రతినిధుల సమక్షంలో వెంకట్రామ్ రెడ్డిని మెమెంటో అందజేసి, శాలువాతో ఘనంగా అవార్డును ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సామాజిక, సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని, నిరుపేదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, సొసైటీ కార్యవర్గ ప్రముఖ సభ్యులు ఎన్.రవి, ఇ.వి.శ్రీనివాస్ రావు, పలువురు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

# ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా పోలీసులు గంజాయి సేవిస్తూ, సరఫరా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న కొందరిని గుర్తించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గంజాయి సేవిస్తున్న గడ్డిగానిపల్లికి చెందిన సెగ్గం సాయి వర్ధన్, సెగ్గంపల్లికి చెందిన దాసరి వంశీ, దుర్గం మహర్షిలను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు గంజాయి కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలను వెల్లడించడంతో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు.వారు ఇచ్చిన సమాచారంతో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన జాడి మనోజ్, దుర్గం కిరణ్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరు గంజాయి సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని



పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి మొత్తం 210 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. గంజాయి విక్రయాలు, రవాణా, నిల్వ, వినియోగం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని అధికారులు స్పష్టం చేశారు.

## 54వ డివిజన్‌లో ఘనంగా 'బడిబాట' కార్యక్రమం.. పాల్గొన్న కార్పొరేటర్ జి. ఉమారాణి



**కరీంనగర్ అక్షిత న్యూస్:** కరీంనగర్ నగరంలోని 54వ డివిజన్ పరిధిలో గల అంగన్‌వాడీ స్కూల్‌లో మంగళవారం 'బడిబాట' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ బడులలో చేరికలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ జి. ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని, ఇక్కడ అందించే పౌష్టికాహారం, ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. అర్హులైన పిల్లలందరినీ తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఆయా, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బడిబాటలో భాగంగా చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు**

**మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎంపీఓ శివకుమార్ పరిశీలన**



**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 16:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం మచ్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపీఓ శివకుమార్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలు ఇటీవల ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి విద్యార్థుల హాజరు, తరగతి గదుల పరిస్థితి, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వంటగది, భోజనశాల, వాష్‌రూమ్‌లు, తాగునీటి సదుపాయాలు, అలాగే పాఠశాల సమీపంలోని మురికి కాలువను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఆత్మస్వరూప్‌తో కలిసి మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేసిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన మరియు పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం, భోజనం చేసేందుకు షెడ్, పరిశుభ్రమైన వంటగది, పారిశుద్ధ్య వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి ఆరోగ్యం, భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి గంగాధర్, అబ్దుల్ ఆహాద్, పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విపత్తుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి




**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** రానున్న వర్షాకాలంలో సంభవించే సహజ విపత్తులు, వరదల నివారణకు సంబంధించి అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తం గా ఉండాలి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,గృహాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావును సూచించారు. గ్రామాలలో నాలుగు రకాల చేతలను సేకరించుటలో ఏదో ఒక చిన్న గ్రామాన్ని ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి గ్రామాలలో నాలుగు చెత్త ద్వారా చెత్త సేకరణ చేపట్టాలని అన్నారు.

ఎలక్ట్రికల్ శాఖ ఆధ్వర్యంలో రారున ప్రకృతి వైపరీత్యాల వలన ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఎలక్ట్రిసిని ఎస్సీ ఆనందం కు సూచించారు.

అగ్నిమాపక శాఖ అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరుగును.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,అదనపు కలెక్టర్ వై వి గణేష్ , డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్

**సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాలపై గ్రామస్థులకు అవగాహన**

**ప్రతి గ్రామం ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలి**

**గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**





**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నర్సాపూర్ (జి) మండలం కుస్లీ గ్రామంలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అనుమతులు లేకుండా నడుపుతున్న 43 ద్విచక్ర వాహనాలను,8 ఆటోలను స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది.

ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఎస్పీ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అలాగే ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గుడుంబా, తెల్లకల్లు వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు కుటుంబాలు, సమాజాన్ని నాశనం చేస్తాయని తెలిపారు.గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

నిర్మల్ జిల్లా ఏర్పడ్డాక మొట్ట మొదటి సారిగా ఒక ఎస్పీ,తమ గ్రామానికి వచ్చినందుకు కుస్లీ వాసులు చాలా ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐ లు గణేష్, శ్రీకాంత్, రవీందర్, లింబాద్రి,పోలీసు,సిబ్బంది, సర్పంచ్,ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ఇష్టారాజ్యంగా పుస్తకాల అమ్మకాలు

**జాడ లేని విద్యాశాఖ**


**దర్జాగా పాఠశాలలోనే పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు**

**విద్యార్థి సంఘాలు పట్టిస్తే తప్ప చర్యలు తీసుకోని అధికారులు**

**విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది..ఫీజుల నియంత్రణలో చేతులెత్తేసిన అధికారులు,పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు అమ్ముతున్న చోద్యం చూస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నా ప్రవేట్ పాఠశాలలపై అధికారులు ఇంతవరకు దృష్టి సారించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థి సంఘాలు సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే తప్ప వారు స్పందించడం లేదు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యథేచ్ఛగా పాఠశాలలోనే పుస్తకాలు అమ్ముతున్న అధికారులు వాటిపై దృష్టి సారించడం లేదు.విద్యార్థి సంఘాల నాయకులు పట్టిస్తే తప్ప వాటిని పట్టించుకునే నాధుడు లేదు..






జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో నిబంధనల్ని గాలికి వదిలి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా పాఠశాల ఆవరణలోనే పాఠ్య పుస్తకాలు ఇతర సామాగ్రి అమ్ముతున్నారంటూ విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి..మంగళవారం భూపాలపల్లి లో ఉన్న సన్ వ్యాలీ( ఫైన్ స్కూల్) ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల లో పుస్తకాలు అమ్మడం చూసి నివ్వరపోయారు.ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థి సంఘం నాయకులకు పాఠశాల యాజమాన్యం నుండి సరైన సమాధానం రాకపోవడంతో వారు బుక్స్ ఉన్న గది ముందు నిరసనకు దిగారు.. పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్నారంటూ జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం అందించారు.. దీంతో వెంటనే డిఇఓ మండల విద్యాశాఖ అధికారిని ఆ పాఠశాలకు పంపారు.పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ దేవా నాయక్ తరగతి గదిలో పుస్తకాలు,టైలు ఇతర సామాగ్రి ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి ఆ గదికి తాళం వేసి సీజ్ చేశారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని విద్యార్థి సంగం నాయకులకు చెప్పారు..తరగతి గదిని సీజ్ చేసిన విధానం పట్ల విద్యార్థి సంఘం నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. . ప్రామాణికంగా కాకుండా తాళంచుట్టు టేపు చుట్టి వదిలేయడంతో పుస్తకాలు మాయమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. . అక్రమంగా పుస్తకాలను అమ్ముతున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే మరిన్ని ఉద్యమాలు చేస్తామన్నారు...

**ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం..పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లు**

భూపాలపల్లి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి అంతా ఇంతా కాదు.. నర్సరీ చదివే పిల్లలకి వేలకు వేలు ఫీజులు తీసుకుంటున్నారు..దీనిపై విద్యాశాఖ కనీసం స్పందించడం లేదు..అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన పుస్తకాలపై కూడా వేలకు వేలు దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు

చుక్కలు చూపిస్తున్నారు...కొన్ని పాఠశాలలు తమ స్కూలు లోనే పుస్తకాలు అమ్ముతున్నారు. భూపాలపల్లి లో పుస్తకాల రేట్లు చూస్తుంటే దిమ్మతిరుగుతుంది.నర్సరీ,ఎల్కేజీ ,యూకేజీ పుస్తకాలకే 6000 వసూలు చేస్తుంటే తమ పరిస్థితి ఏందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. జిల్లాలో ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని విద్యార్థి సంఘ నాయకులతో పాటు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

# కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగు

**మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**



**జగిత్యాల, అక్షిత న్యూస్:** కంప్యూటర్ శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు.

వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం వాల్మీకి ఆవాసంలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం గత 32 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా వసతి, భోజనం, విద్యా సౌకర్యాలను అందిస్తూ గొప్ప సేవ చేస్తోందన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి నడవడి, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడం హర్షనీయమన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రధాన వక్త గా విచ్చేసిన తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సేవా భారతి ద్వారా దేశంలో సుమారు 1,75,000 సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత సమాజంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి సంజయ్,సంతోష్, కౌన్సిలర్ ప్రశాంత రావు,సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, ఆవాస కార్యదర్శి మదన్మోహన్రావు, ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, కైలాసం కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, గౌరిశెట్టి హరీష్,అశోక్ రావు, డాక్టర్ ధనుంజయ, బొమ్మెర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రి ఆలయ ఈవోగా కొత్తపల్లి వెంకటయ్య



**వలిగొండ/ అక్షిత న్యూస్:** మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, వెంకటాపురం నూతన కార్యనిర్వాహణాధికారి (ఈఓ)గా కొత్తపల్లి వెంకటయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.కొత్తపల్లి వెంకటయ్య ఈఓగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దేవస్థానం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం కృషి చేస్తానని నూతన కార్యనిర్వహణాధికారి తెలిపారు. పలు దేవాలయాల్లో పనిచేసిన మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని వెంకటయ్య పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దేవస్థానం ఆదాయాన్ని పెంచేందుకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు

**చెట్ల కొమ్మలు తొలగించాలని స్థానికుల డిమాండ్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ కోతి రాంపూర్ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులు, స్థానికులు తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. ఇక్కడి మై విలేజ్ రెస్టారెంట్ పక్క గల్లీలో హైవోల్టేజ్ విద్యుత్ తీగలను తాకుతూ భారీగా చెట్ల కొమ్మలు విస్తరించాయి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో గాలిదుమారానికి ఈ కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడుతున్నాయి. దీనివల్ల ఈ ప్రాంతంలో తరచూ విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గంటల తరబడి కరెంట్ లేకపోవడంతో స్థానికులు, వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మరోవైపు, ఇదే రోడ్డు పక్కనే ఉన్న ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిస్థితి మరీ ప్రమాదకరంగా మారింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఒక భారీ వృక్షం కొమ్మలు పూర్తిగా అల్లుకుపోయాయి. వర్షం పడినప్పుడు లేదా గాలి వీచినప్పుడు ఈ కొమ్మల వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు పక్కనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఆ దారి గుండా వెళ్లే బాటసారులు, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ప్రమాదవశాత్తూ తీగలు తెగిపడితే పెద్ద ప్రమాదం జరుగుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులకు, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం పూర్తిగా ముదరక ముందే అధికారులు స్పందించి, తక్షణమే ఆ చెట్ల కొమ్మలను నరికివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని 9వ డివిజన్ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల, అక్షిత న్యూస్:** జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన







వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. జగిత్యాలలో రూ.235 కోట్లతో నిర్మాణ దశలో ఉన్న 450 పడకల అత్యాధునిక నూతన ఆసుపత్రి భవన పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కొత్త ప్రాజెక్టుతో జగిత్యాల జిల్లా ఉత్తర తెలంగాణ లోనే ఒక పెద్ద హెల్త్‌కేర్ హబ్ గా మారుతుందని, నిధుల సద్వినియోగం మరియు మౌలిక వసతుల మెరుగుదలపై కలెక్టర్, వైద్య అధికారుల తో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి ఆసుపత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, డియంహెచ్ వో డా.సుజాత, కమిటీ సభ్యులు టీవీ సూర్యం, సిరిసిల్ల శ్రీనివాస్, సూపరిండెంట్ డా కృష్ణ మూర్తి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, ఆర్ఎంవో డా.రామకృష్ణ, ఆర్‌డబి ఈఈ శ్రీనివాస్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఒకేషనల్ గ్రూప్ ఎలాంటి లో రాష్ట్రంలో ప్రధమ స్థానం సాధించిన సాగర్

### అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మలో సత్తుపల్లి శ్రీ బండి శోభనచలం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో , ఒకేషనల్ ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం గ్రూప్ ఎఇటి లో 495/500 స్టేట్ ఫస్ట్ సాధించిన విద్యార్థి సరియం సాగర్ ను అభినంధించి, శుభాకాంక్షలు తెలియజేసారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్...ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ లక్ష్మయ్య, లెక్చరర్లు మధుకర్ ,అనసూర్య ,రాంబాబు , శ్రీహరి పాల్గొన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో కార్మికుల భద్రత, ఆరోగ్యంపై ఉన్నతాధికారుల తనిఖీలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి ఏరియా గనుల్లో భద్రత, కార్మికుల ఆరోగ్య ప్రమాణాలను పరిశీలించేందుకు డిఎంఎస్ డాక్టర్ ఐ. సత్యనారాయణ పర్యటించారు.జె.వి.ఆర్ కేజీఎం రీజియన్ జీఎం (సేఫ్టీ) కృష్ణ గోపాల్ తివారి వారితో కలిసి జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ (జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్) గనిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. గనిలోని ఉత్పత్తి ప్రాంతాలను పరిశీలించిన అనంతరం, అక్కడ ఒక ప్రత్యేక సేఫ్టీ మాక్ డ్రిల్ (మాక్ డ్రిల్) నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సింగరేణి ఉద్యోగులకు, షూషి ఇన్ఫ్రాస్ట్రక్చర్, పి.సి. పటేల్ కాంట్రాక్ట్ కార్మికులకు అవగాహన కల్పించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల రక్షణ, ఆరోగ్యం సింగరేణికి అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా డిఎంఎస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిఎం, జె.వి.ఆర్.ఓసి పి.ఓ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, సోటో జిఎం బొల్లం శ్రీనివాస్, కిష్టారం పి.ఓ సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు బి. శ్రీనివాసరావు, జి.వి. రావు, ఎస్.ఓ.ఎంలు బి. రాజేశ్వరరావు, బి. రామకృష్ణ,జి. కళ్యాణ్ రామ్, సేఫ్టీ ఆఫీసర్ గోవింద్, సంక్షేమ అధికారులు కావ్య, శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సి.పి.పి.దరఖాస్తులు ఎస్.బి.ఐ.లో అందచేత



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ప్రయోజనకరమైన కాంప్రహెన్సివ్ పెన్షన్ ప్రాజెక్టు దరఖాస్తులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ సూర్య చంద్ర సాహుకి అందచేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్వీసు పెన్షనర్ల కొరకు అనేక ప్రయోజనాలతో కూడిన పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. వివరాలు తెలుసుకున్న టి.యస్.జి.ఆర్.ఈ.ఏ. నాయకులు తొలి విడతగా నలభై దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ కు అందచేసారు.సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు,నాయకులు సాంబశివరెడ్డి, బూరుగు దాసు,మధుసూదన రాజు, పూర్ణచంద్రరావు దరఖాస్తులు అందచేసిన వారిలో ఉన్నారు.

## ములుగు డివిజన్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనం ప్రారంభం

### టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ ఈఆర్‌టీ వాహనం ప్రారంభం

### విద్యుత్ అంతరాయాలు, బ్రేక్‌డౌన్‌లు, డీటీఆర్‌ల తరలింపులో వేగవంతమైన సేవలు

### మారుమూల ప్రాంతాల వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించనున్న వాహనం



**ములుగు, అక్షిత న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో మంజూరైన ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్‌టీ) వాహనాన్ని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. భిక్షపతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బి. భిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలు, బ్రేక్‌డౌన్ పరిస్థితులు, నిర్వహణ పనులు, దెబ్బతిన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్) తరలింపు, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అత్యవసర సేవలను మరింత వేగంగా అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. ములుగు డివిజన్ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, వినియోగదారుల సంతృప్తిని పెంపొందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ పి. నాగేశ్వరరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎన్. వేణుగోపాల్, ఏఈ (కమర్షియల్) మహేందర్, ఏఈ (టెక్నికల్) కృష్ణారావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

### పెండింగ్ బకాయిలు, వైద్య సదుపాయాలు కల్పించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి




**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో జరిగిన కార్మికుల సమ్మెను త్వరితగతిన పరిష్కరించిన యాజమాన్యానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. అదే సమయంలో విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించింది. 2013 పీఆర్సీ యాజమాన్య కాంట్రిబ్యూషన్ బకాయిలను చెల్లించి పీఎఫ్ పెన్షన్ పెంపునకు చర్యలు తీసుకోవాలని, 2017 పీఆర్సీతో పాటు 2021 పీఆర్సీని కూడా విశ్రాంత ఉద్యోగులకు అమలు చేసి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని సంఘం కోరింది. అలాగే 2026 ఏప్రిల్ వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ రావాల్సిన అన్ని బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. సూపర్ లగ్జరీ బస్సుల్లో విశ్రాంత ఉద్యోగి, ఆయన జీవిత భాగస్వామికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, తార్నాక ఆసుపత్రిలో రెండు నెలలకు సరిపడా మందులను ఒకేసారి అందించే విధానాన్ని పునరుద్ధరించాలని కోరింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆసుపత్రుల్లో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచడంతో పాటు, ఇప్పటివరకు మెంబర్షిప్ పొందని విశ్రాంత ఉద్యోగులకు మరోసారి సభ్యత్వం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. వైద్య కారణాలతో ఉద్యోగ విరమణ చేసిన (మెడికల్ అన్‌ఫిట్) ఉద్యోగులు, స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) పొందిన ఉద్యోగుల కుటుంబాలకు కూడా రూ.30 వేల దహన సంస్కార సహాయాన్ని వర్తింపజేయాలని కోరింది. అలాగే చికిత్స కోసం హైదరాబాద్‌కు వచ్చే విశ్రాంత ఉద్యోగులకు సీబీఎస్ లేదా జేబీఎస్ విశ్రాంతి గదుల్లో వసతి సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రీజినల్ అధ్యక్షుడు పి. రీజినల్ చైర్మన్ సత్యనారాయణ, రీజినల్ ప్రధాన కార్యదర్శి బి. కృష్ణమూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మురళీధర్, ఫారుక్, మారుతి, చీఫ్ అడ్వైజర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగారం, ఆంజనేయులు, ఈశ్వరయ్య, బీర్బల్, సంయుక్త కార్యదర్శులు సుధాకర్, కిష్టయ్య, నరసింహులు, జనార్ధన్, కోశాధికారి బాలరాజు, ప్రచార కార్యదర్శులు వంటప్ప, దేవదానం, శివకుమార్, సంగారెడ్డి డిపో చైర్మన్ కె. నవాజ్, దుర్గారాములు, రాజిరెడ్డి, జి. నర్సిములు, పి.వి. గౌడ్, జీఆర్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.